జాతీయ క్రీడకు ఆదరణ అంతంతే

- టోర్నీల నిర్వహణకు వసతుల కొరత
- పెవిలియన్, డార్మెటరీ ఉంటే మరిన్ని క్రీడలకు అవకాశం


కాకినాడ డీఎస్ఏలో హాకీ యాస్ట్రో టర్ఫ్ మైదానం

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): ఏదేనా టోర్నీ నిర్వహించాలంటే భౌతిక వసతులు ఎంతో అవసరం. కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో సుమారు రూ.7 కోట్లతో వైఎస్సార్ ప్రభుత్వ హయాంతో యాస్ట్రో టర్ఫ్ హాకీ మైదానం ఏర్పాటు చేశారు. ఎంపీ వంగా గీత చొరవతో కేంద్ర ప్రభుత్వ నిధులతో ఈ మైదానం నిర్మాణాన్ని చేపట్టారు. 2022 నుంచి ఈ మైదానం వినియోగంలోకి వచ్చింది. మైదానం వినియోగంలోకి వచ్చిన నాటి నుంచి ఏటా జాతీయస్థాయి టోర్నమెంట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అయితే జిల్లా క్రీడా మైదానంలో హాకీ పరంగా అంతర్జాతీయ ప్రమాణాలతో మైదానం అందుబాటులో ఉన్న క్రీడాకారులకు వసతికి అనువైన భవనాలు లేకపోవడంతో జాతీయ స్థాయి పోటీలకు నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులకు అనువైన వసతి ఏర్పాట్లు లేకపోవడంతో అంతర్జాతీయ స్థాయి టోర్నీల నిర్వహణకు ముందడుగు వేయలేకపోతున్నారు. ప్రస్తుతం హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఇండియన్ హాకీ సంఘం సౌజన్యంతో 15వ జూనియర్ మహిళల హాకీ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు 29 రాష్ట్రాల నుంచి 600 మంది క్రీడాకారులు హాజరయ్యారు. వీరిలో కొందరికి సార్లకోటలోను, కొందరికి కాకినాడలోను వసతి ఏర్పాట్లు చేశారు. అయితే పోటీలు జరిగే మైదానంలోనే వసతి ఏర్పాట్లు ఉంటే క్రీడాకారులకు మరింత అనువుగా వుండడమే కాక రవాణా ఖర్చులు కూడా తగ్గతాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. సుమారు రూ.కోటి వ్యయంతో నిర్వహించే ఈ టోర్నీకి కలెక్టర్ షణ్మోహన్ క్రీడాకారులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసినా, కాకినాడ జిల్లా క్రీడామైదానంలో హాకీ కి సంబంధించిన క్రీడాకారుల డ్రెస్సింగ్ రూమ్‌లు, పెవిలియన్, భోజన గదులు, వసతి గదుల కొరత అలాగే ఉంది. దీంతో ప్రభుత్వం చొరవ తీసుకుని నిధులు కేటాయించి శాశ్వతంగా వసతి, భోజన గదులు ఏర్పాట్లు చేస్తే బాగుంటుందని హాకీ ఆంధ్రప్రదేశ్ సంఘ ప్రతినిధులు కోరుతున్నారు.

రాష్ట్రంలోనే మూడోది



కాకినాడతో పాటు కడప, పులివెందులలో హాకీ టర్ఫ్ పిచ్‌లు ఉన్నాయి. కాకినాడలో ఉన్న రాష్ట్రంలో మూడో మైదానం. అయితే వసతుల పరంగా అనువైన సౌకర్యాలు లేక అంతర్జాతీయ స్థాయి పోటీల నిర్వహణకు ముందుకు రాలేకపోతున్నాం. ప్రస్తుతం జరుగుతున్న జాతీయ జూనియర్స్ పోటీలలో జాతీయ జట్టు క్రీడాకారులు కూడా ఆడుతున్నారు. నవంబర్‌లో జరిగే ప్రపంచ కప్ పోటీలకు ఈ టోర్నీ నుంచి ప్రాబబుల్స్‌ను ఎంపిక చేస్తాం. జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాల కల్పించడానికి సరిపడా సదుపాయాలు లేవు. ఈ సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

– హర్షవర్ధన్, కార్యదర్శి, హాకీ ఆంధ్రప్రదేశ్

ప్రభుత్వం అరకొర నిధులు అందిస్తోంది



రాష్ట్రంలో హాకీ అభివృద్ధికి ప్రభుత్వం అరకొర నిధులు అందిస్తోంది. క్రీడాకారుల శిక్షణకు సరిపడ క్రీడా సామగ్రిని అందించి, ప్రతి జిల్లాకు నిధులు కేటాయించి అవసరమైన కోచ్‌ల నియామం చేపడితే రాష్ట్రం నుంచి కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు తయారవుతారు. హాకీ ఆంధ్రప్రదేశ్ నుంచి కాకినాడకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపించాం. ఈ ఏడాదిలో మంజూరైతే మరిన్ని వసతుల కల్పనకు అవకాశం ఉంటుంది.

– థామస్ పీటర్, ట్రెజరర్, హాకీ సంఘం

అన్ని సదుపాయాలు కల్పించాం



కలెక్టర్ షణ్మోహన్ సహకారంతో టోర్నీలో పాల్గొంటున్న క్రీడాకారులకు అన్ని సదుపాయాలు కల్పించాం. అయితే కాకినాడ హాకీ మైదానానికి సంబంధించి డ్రస్సింగ్ రూమ్స్, పెవిలియన్, వసతి సదుపాయాలు కొరతగా ఉన్నాయి. కలెక్టర్ చొరవ తీసుకుని ఈ సదుపాయాలు కల్పిస్తే భవిష్యత్‌లో మరిన్ని ఇటువంటి టోర్నీల నిర్వహణకు వీలుంటుంది.

– రవిరాజు, కోఆర్డినేటర్, హాకీ టోర్నీ

క్లుప్తంగా

గిడ్డంగుల సంస్థ వ్యవస్థాపక దినోత్సవం


విశ్రాంత జీఎం, మేనేజర్లను సత్కరిస్తున్న సిబ్బంది

కరప: గిడ్డంగుల సంస్థ 68వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నడకుదురులోని కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు, సిబ్బందితో ఏర్పాటుచేసిన సమావేశంలో మేనేజర్ బి.సత్యనారాయణ మాట్లాడుతూ 1958లో ఆగస్టు నెలలో రాష్ట్రంలో నాలుగుచోట్ల(ఆముదాలవలస, విజయనగరం, నిర్మల్, మహబూబాబాద్‌లో) 2,127 మెట్రిక్ టన్నుల సామర్థ్యంగల నాలుగు గిడ్డంగులతో ప్రారంభమైందన్నారు. ఈ సంస్థ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతోమందికి ఉపాధి లభిస్తోందన్నారు. నడకుదురు గోదాంలలో సుమారుగా 150 మంది హమాలీలు ఉపాధి పొందుతున్నట్టు గిడ్డంగుల మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా విశ్రాంత జీఎం ఇండుగుల ప్రసాదనాయుడు, మేనేజర్ సత్యనారాయణలను సిబ్బంది, కార్మికులు ఘనంగా సత్కరించారు.

ఎస్పీని కలసిన శ్యామ్


శ్యామ్‌ను అభినందిస్తున్న ఎస్పీ బిందుమాధవ్

బోట్‌క్లబ్ (కాకినాడసిటీ): ఇటీవల విడుదలైన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేత గుంటూరు శ్యామ్ బుధవారం ఎస్పీ బిందు మాధవ్‌ను ఆయన కార్యాలయంలో కలిశారు. ప్రభుత్వం ప్రకటించిన 6014 కానిస్టేబుల్ పోస్టులకు 4673 పోస్టులను కైవసం చేసుకున్న శ్యామ్ ఇనిస్టిట్యూట్ అందిస్తున్న సేవలను ఎస్పీ అభినందించారు. సివిల్, ఏపీఎస్పీ విభాగాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులను సాధించిన శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. హోం గార్డులుగా పనిచేస్తున్న 60 మందికి ఉపయోగపడే విధంగా శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేత శ్యామ్ ఉచితంగా రూ.2 లక్షల స్టడీ మెటీరియల్ అందించడంతో 15 పోస్టులు సాధించారన్నారు. ఎస్పీని కలిసిన వారిలో శ్యామ్ ఇనిస్టిట్యూట్ కోచ్ కాంతారావు పాల్గొన్నారు.

కాకినాడ అధికారుల ఫోన్ నెంబర్లు

మున్సిపల్ అధికారులు	
కమిషనర్	9100945696
అదనపు కమిషనర్	9849907096
డిప్యూటీ కమిషనర్	9949921555
ఏసీపీ	9989743049
ఎంహెచ్‌వో	9949432320
ఎస్ఈ	9959988639
మేనేజర్	7093519888
టీపీఆర్వో	9701385284
అకౌంట్ ఆఫీసర్	9849907084
సిటీ మిషన్ మేనేజర్	7901610084
పంచాయతీ అధికారుల ఫోన్ నెంబర్లు	
డివిజనల్ పంచాయతీ అధికారి	9849903188
ఫుడ్ ఇన్‌స్పెక్టర్	9494297564
ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ	9100121109
జిల్లా వ్యవసాయశాఖాధికారి	8331056483
దేవదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్	9290145126
గృహ నిర్మాణశాఖ డీఈ	7093930577
పశుసంవర్ధకశాఖ జేడీ	9989932835
డీసీసీబీ జీయం	8341208227
జిల్లా సహకారశాఖ అధికారి	9100109168
జీజీహెచ్‌లో ముఖ్యమైన ఫోన్ నంబర్లు	
సూపరింటెండెంట్	98499 03870, 0884 2302001
సీఎస్ ఆర్ఎంవో	98499 03871
డీసీఎస్ ఆర్ఎంవో	98499 03871
ఆర్ఎంవో	0884 2302003
డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్	0884 2302002
అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)	98499 03873, 0884 2302004
పోలీస్ అవుట్‌పోస్ట్	83329 57924
అత్యవసర విభాగం	0884 2302021
బ్లడ్ బ్యాంక్	0884 2302009
మెడికల్ రికార్డ్స్ సెక్షన్ (ఎంఆర్‌డీ)	0884 2302018

కరప మండల అధికారుల ఫోన్‌నంబర్లు

ఎంపీడీఓ	9346790319
తహసీల్దార్	9849903908
ఈఓ పీఆర్ ఆర్డీ	9849352293
మండల ఇంజనీరింగ్ అధికారి	8886865417
మండల వ్యవసాయాధికారి	8331056589
ఎంఈఓ–1	8008293994
ఎంఈఓ–2	8919940656
హౌసింగ్ ఏఈఈ	7093930450
ఉపాధిపథకం ఏపీఓ	7093998259
వెలుగు ఏపీఓం	9959989273
ఎలక్ట్రికల్ ఏఈ	9440812638
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ	9603007219
ఇరిగేషన్ ఏఈఈ	9704651826
డ్రైనేజ్‌శాఖ ఏఈఈ	9963744219
ఆర్‌అండ్‌బి ఏఈఈ	9440818530
కరప పీహెచ్‌సీ డాక్టర్	8096940176
వేళంగి పీహెచ్‌సీ డాక్టర్	9962553545
పశుసంవర్ధకశాఖ ఏడీఏ	9490047668
నడకుదురు వెటర్నరీడాక్టర్	9652547579
వేళంగి వెటర్నరీ డాక్టర్	8332973558
అరట్లకట్ట వెటర్నరీ డాక్టర్	9494671642

ఓఎన్‌జీసీ సీఎస్సార్ నిధులతో ఏఎస్‌డీలో గదుల ఆధునీకరణ

బాలాజీచెరువు: అన్నవరం సత్యవతీదేవి డిగ్రీ కళాశాలలో ఓఎన్‌జీసీ సీఎస్ఆర్ నిధులు రూ.32.87 లక్షలతో ఆధునీకరించిన ఫిజికల్ ఎడ్యుకేషన్ గదులను బుధవారం ప్రారంభించారు. ఓఎన్‌జీసీ ఈడీ రత్నేష్‌కుమార్, ప్రెసిడెంట్ శ్వేతసింగ్‌లు హాజరై ఓఎన్‌జీసీ ద్వారా విద్యాలయాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇచ్చి సహకరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అనంతలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ సువర్చల, పీడీ ప్రమీలరాణి, సులక్షణ,ఎం.వసంతలక్ష్మి పాల్గొన్నారు.

ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ప్రారంభం


డీఎస్ఏలో జరుగుతున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్పీ బిందుమాధవ్

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): జిల్లా క్రీడా మైదానంలో జరుగుతున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ రెండో రోజు ర్యాలీని ఎస్పీ బిందుమాధవ్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో పాల్గొంటున్న అభ్యర్థులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడారు. అనంతరం ఆర్మీ అధికారులతో కలసి ర్యాలీ ఏర్పాట్లను పర్యవేక్షించారు. దేశ భద్రతలో ఆర్మీ సేవలు ఎంతో ముఖ్యమని, దేశానికి సేవచేయడానికి యువత ముందుకు రావాలన్నారు. ఈ ర్యాలీని సద్వినియోగం చేసుకుని రక్షణ రంగంలో ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు.

పోరాట యోధుడు జక్కంపూడి


జక్కంపూడి రామ్మోహనరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

బోట్‌క్లబ్: కష్టాల్లో ఉన్న ప్రతి కార్యకర్తకు నేనున్నానంటూ భరోసా ఇచ్చిన మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు గొప్ప పోరాటయోధుడని వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న అన్నారు. మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు జయంతిని బుధవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించారు. పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధికారంలో ఉన్నా, లేకున్నా నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ భరోసా కల్పించారన్నారు. అటువంటి నేతల సేవలు స్ఫూర్తిని కలిగిస్తాయన్నారు. జిల్లాలో తిరుగులేని నాయకుడిగా ఎంతో మందికి రాజకీయ భవిష్యత్ కల్పించిన జక్కంపూడి గొప్ప నాయకుడని కొనియాడారు. కార్యకర్తల హృదయాల్లో ఆయన చిరస్థాయిగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భీమేశ్వరుని హుండీల లెక్కింపు

బోట్‌క్లబ్: స్థానిక దేవాలయం వీధిలోని బాలాత్రిపుర సుందరి సమేత భీమేశ్వరస్వామి హుండీలను బుధవారం దేవదాయశాఖ అధికారులు లెక్కించారు. నాలుగు నెలల వ్యవధికి రూ.1.15 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ రాపర్తి రాజేశ్వరరావు తెలిపారు. ఈ హుండీల లెక్కింపులో దేవదాయశాఖ తనిఖీదారు వడ్డి ఫణీంద్రకుమార్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మత్స్యకారుల విడుదలకు చర్యలు తీసుకోండి

బాలాజీచెరువు: శ్రీలంకలో బందీలుగా ఉన్న మత్స్యకారుల విడుదలకు చర్యలు తీసుకోవాలని శ్రీలంక భారత్ కాన్సుల్ జనరల్ అధికారి సాయి మురళికు ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ లేఖ రాశారు. కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులు నావిగేషన్‌లో ఏర్పడిన సాంకేతిక సమస్య వల్ల దురదృష్టవశాత్తు శ్రీలంక జలాల్లోకి ప్రవేశించారని, వారిని స్వదేశానికి రప్పించడానికి కృషి చేస్తున్నట్లు ఎంపీ తెలిపారు.

ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా క్రీడాపోటీలు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): జిల్లా క్రీడా మండలి ఆధ్వర్యంలో హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 29న వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీఓ బి.శ్రీనివాస్ కుమార్ బుధవారం తెలిపారు. అథ్లెటిక్స్, ఆర్చరీ, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, హాకీ, కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్, వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాంశాల్లో అండర్–22 విభాగంలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. జోనల్‌స్థాయిలో ఈ నెల 11 నుంచి 14 వరకు, రాష్ట్రస్థాయిలో 16 నుంచి 20 వరకు జరుగుతాయని తెలిపారు. ఆసక్తి గల వారు క్రీడామండలి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

హిరోషిమా డేపై విద్యార్థులకు అవగాహన

పెద్దాపురం: సైన్స్ మానవ పురోభివృద్ధికి ఉపయోగపడాలని, వినాశనానికి కాదని ఏసీటీ సైన్స్ సెంటర్ నిర్వాహకులు బుద్దా శ్రీనివాస్ అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో పెద్దాపురం చిల్డ్రన్ క్లబ్, ఏసీటీ సైన్స్ సెంటర్ సంయుక్తంగా బుధవారం హిరోషిమా డే నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్ర అధ్యక్షతన జరిగిన హిరోషిమా–అణుబాంబు అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్దా శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అణుబాంబు ప్రమాదాన్ని వివరించారు. సైన్స్ అందించిన ఫలాలు మానవులకు ఉపయోగపడే విధంగా ఉండాలని, కొంతమంది స్వార్థానికి ఉపయోగపడకూడదన్నారు. 1947 ఆగష్టు 6న జపాన్‌లోని హిరోషిమా నగరంపై అమెరికా లిటిల్ బాయ్ పేరుతో అణుబాంబు వేసిందని, దీనివల్ల జరిగిన వినాశనం నుంచి ఇప్పటికి కోలుకోలేని స్థితి ఏర్పడిందన్నారు. ఎంత అభివృద్ధి చెందినా అణుబాంబు ఫలితాలు ఇప్పటికీ మానవ జీవనంపై పడుతూనే ఉన్నాయన్నారు. యుద్ధం ప్రజలపైన తీవ్ర ప్రభావాన్ని చూపుతుందనే విషయాన్ని మనం ఎప్పటికీ మరచిపోకూడదని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి రొంగల అరుణ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాట్‌ఫాంలు శుభ్రంగా ఉంచాలి

సామర్లకోట: రైల్వే స్టేషన్ పరిసరాలతో పాటు ప్లాట్‌ఫాంలు పరిశుభ్రంగా ఉంచాలని రైల్వే స్టేషన్ మేనేజరు రమేష్ అన్నారు. స్వచ్ఛత పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం రైల్వే ప్లాటు ఫారాలను క్లీనింగ్ మిషన్లతో శుభ్రం చేశారు. అదే విధంగా ప్లాటు ఫారం నుంచి రైలు పట్టాల మధ్యలో చెత్త వేయడం నేరమని హెచ్చరించారు. ఎవరికి వారే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్య సమస్యలు ఉండవని చెప్పారు. ఈ మేరకు రైల్వే అధికారులు, సిబ్బంది, ప్రయాణికులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఏడీఈఎన్ శివప్రసాద్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ కల్యాణి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కేవీ గిరి, సీనియర్ సెక్షన్ ఇంజినీర్లు బీవీ రామ సుబ్బారావు, రమణ, సంజీవ్‌కుమార్, చిరంజీవి, చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ మహేష్, టిక్కెట్ చెక్కింగ్ ఇన్‌స్పెక్టర్ చైతన్య, ఆర్పీఎఫ్ ఎస్సై ప్రవీణ్‌కుమార్, వివిధ డిపార్టుమెంట్ల హెడ్స్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల పొలంబాట


నడకుదురులోని పంటపొలంలో కూలీలతో కలసి కలుపు తీస్తున్న విద్యార్థులు

కరప: రైతులు వరిపంటను ఎలా పండిస్తున్నారో విద్యార్థులు అవగాహన కల్పించుకోవాలని ఉపాధ్యాయుడు వాకాడ వెంకటరమణ అన్నారు. నడకుదురు మండల ప్రజాపరిషత్ మోడల్ పాఠశాల విద్యార్థులను బుధవారం ఆయన పంటపొలాల్లోకి తీసుకెళ్లి నారుమడి పెంపకం నుంచి వరినాట్లు వేసి, పంట పండించే వరకు రైతులు చేసే పనులను విద్యార్థులకు వివరించారు. ఏరువాక, పంట ఎదుగుదల, కలుపు తీత, రసాయనిక ఎరువులు వేయడం, మందుల పిచికారీ తదితర విషయాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. పొలాల్లో కలుపు తీయడాన్ని విద్యార్థులు పరిశీలించి, కూలీలతో కలసి కలుపుతీశారు. హెచ్ఎం కె.మేరీ రత్నకుమారి, ఉపాధ్యాయులు బి.రాంబాబు, కె.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులలో సృజనాశక్తి పెంచాలి


ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈఓ రమేష్

బాలాజీచెరువు: విద్యార్థుల్లో సృజనాత్మకత శక్తి పెంపొందించాలని జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ పేర్కొన్నారు. జిల్లా సమగ్రశిక్ష కార్యాలయ సమావేశపు మందిరంలో బుధవారం ఆటల్ టింకరింగ్ ల్యాబ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక టింకరింగ్ ల్యాబ్‌లు కలిగిన జిల్లా కాకినాడ అని, 2019లో 49 పాఠశాలల్లో ఏర్పాటు చేశారన్నారు. ల్యాబ్ స్థాపనకు రూ.10 లక్షలు కేటాయించడంతో పాటు ఏటా నిర్వహణకు రూ.2 లక్షలు చొప్పున ఐదేళ్లు ఇస్తున్నారని తెలిపారు. ఈ ల్యాబ్‌ద్వారా కంప్యూటర్ కోడింగ్, వివిధ రకాల సెన్సార్లు, ఇంజినీరింగ్ స్కిల్స్, బేసిక్ ఎలక్ట్రానిక్స్, త్రీడీ పింటింగ్, డ్రోన్ టెక్నాలజీ వంటి నైపుణ్యాలు పెంపొందించుకుంటారన్నారు. జిల్లా సైన్స్ అధికారి వినీల్ మాట్లాడుతూ సకాలంలో ల్యాబ్ డ్యాష్ బోర్డులు అప్‌డేట్ చేసి నిధులు పొందాలని సూచించారు. జిల్లా నోడల్ అధికారి కళ్యాణ చక్రవర్తి యుటిలైజేషన్ సర్టిఫికెట్లు ఏ విధంగా అప్‌లోడ్ చేయాలో వివరించారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, డీవైఈఓ నాయుడు వేంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మెరుగైన పారిశుధ్యం కల్పించాలి


కొవ్వాడలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ లక్ష్మణరావు


కొంగోడులో తడి, పొడిచెత్త సేకరణపై, మన మిత్ర యాప్ గురించి అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ అనుపమ

- జెడ్పీ సీఈఓ లక్ష్మణరావు

కాకినాడ రూరల్: గ్రామాలలో మెరుగైన పారిశుద్ధ్యం కల్పించాలని జెడ్పీ సీఈఓ వీవీవీఎస్ లక్ష్మణరావు మండల స్థాయి అధికారులకు సూచించారు. మండలంలోని కొవ్వాడ గ్రామంలో బుధవారం ఉదయం ఆయన పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఎండీపీఓ పి.సతీష్, ఈఓ పీఆర్‌డీ సీతారామాంజనేయులు తో కలిసి గ్రామంలో పలు వీధుల్లో పర్యటించారు. చెత్త సేకరిస్తున్న పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. తడి, పొడి చెత్తను వేరు చేసి చెత్త నుంచి సంపద కేంద్రాలకు తరలించి వాటి నుంచి వర్మీ కంపోస్టు తయారు చేయాలన్నారు. పారిశుద్ధ్యంతో పాటు డ్రైనేజీల్లో పూడికను ఎప్పటికప్పుడు తొలగించాలని, పల్లెలు పచ్చని వాతావరణానికి ప్రతీకగా నిలిచేందుకు మొక్కలు నాటాలన్నారు. గ్రామంలో పారిశుధ్య పనుల వివరాలు, సిబ్బంది, తదితర వివరాలను సీఈఓకు ఎంపీడీఓ సతీష్, ఈఓ పీఆర్డీ వివరించారు.

పారిశుధ్య పనుల తనిఖీ

కరప: మండలం కొంగోడులో ఎంపీడీఓ ఎం.అనుపమ, గురజనాపల్లిలో డిప్యూటీ ఎంపీడీఓ ఎస్‌వీ శ్రీనివాసరావులు బుధవారం పర్యటించి, పారిశుధ్య పనులను పరిశీలించి, తడి, పొడి చెత్త సేకరణపై పంచాయతీ సిబ్బందికి సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలను కలసి పారిశుధ్య కార్మికులు ఇంటింటికీ వచ్చినప్పుడు తడి, పొడి చెత్త విడదీసి ఇవ్వాలన్నారు. మన మిత్ర యాప్, పంచాయతీ పనితీరుపై వచ్చే ఐవీఆర్ఎస్ కాల్స్ గురించి వివరించి, అవగాహన కల్పించారు.

వేంకటేశ్వరస్వామి పవిత్రోత్సవాలు ప్రారంభం


స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు

పిఠాపురం: పట్టణంలో వేంచేసిన తిరుమల తిరుపతి దేవస్థానాల పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి పవిత్రోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు, వేద పండితులు అంకురార్పణతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. నాలుగు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆలయ సూపరింటెండెంట్ మల్లికార్జున, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆనందమీనందమాయె..


విక్రయానికి సిద్ధంగా చేపలు



మత్స్యకారులకు చిక్కిన భారీ సంపద

కొత్తపల్లి: అమీనాబాద్ శివారు చేపలరేవు బుధవారం భారీ మత్స్య సంపదతో కళకళలాడింది. బోట్లపై వేటకు వెళ్లిన మత్స్యకారులకు సుమారు 3 టన్నులు చేపలు లభించాయి. రూ.25 లక్షల విలువైన చేపలు వలలకు చిక్కాయి. ఈ చేపలను వ్యాపారులు కొనుగోలు చేసి తమిళనాడు, కేరళ, హైదరాబాద్, బెంగుళూరు వంటి ప్రాంతాలకు ఎగుమతి చేశారు.

ఇటీవల కోణాం చేపల వ్యాపారం జోరుగా సాగుతోంది. సుమారు కేజీ చేప రూ.600 నుంచి రూ.700 ధర పలుకుతోంది. కోణాలు, చందువ చేపలను కొనుగోలు చేసేందుకు వ్యాపారులు పోటీ పడుతున్నారు.

మహాలక్ష్మీదేవిగా వనదుర్గమ్మదర్శనం



అన్నవరం: రత్నగిరిపై వనదుర్గ అమ్మవారి శ్రావణమాస జాతర మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు మహాలక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. రెండు చేతుల్లో కమలాలు ధరించి ఒక చేయి అభయహస్తంగా, మరో చేతిలో పాశం ధరించి భక్తులకు కనువిందు చేశారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి 11 గంటల వరకు రుత్విక్కులు నవగ్రహ జపాలు, శ్రీచక్రార్చన, పురుష, శ్రీసూక్త పారాయణలు, మూలమంత్ర జపాలు, సూర్యనమస్కారాలు, సప్తశతీ పారాయణలు, మూలమంత్ర జపాలు, బాల, కన్య, సువాసినీ పూజలు, చండీ పారాయణలు నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు లక్ష కుంకుమార్చన, చండీహోమం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. వేద పండితులు గొల్లపల్లి ఘనాపాఠి, గంగాధరబట్ల గంగబాబు, యనమండ్ర శర్మ, చిట్టి శివ, ముష్టి పురుషోత్తం, ప్రధానార్చకులు కోట సుబ్రహ్మణ్యం, కల్యాణబ్రహ్మ ఛామర్తి కన్నబాబు, వ్రతపురోహితులు పాలంకి పట్టాభి, అంగర సతీష్, ఆలయ అర్చకులు దేవులపల్లి ప్రసాద్ మరో 44 మంది పూజలు నిర్వహించారు.

కనకదుర్గ అమ్మవారికి చండీహోమం

కొండదిగువన తొలి పావంచా వద్ద కొలువైన కనకదుర్గ అమ్మవారి జన్మ నక్షత్రం మూల సందర్భంగా బుధవారం చండీహోమం నిర్వహించారు. ఉదయం తొమ్మిది గంటలకు పండితులు హోమం ప్రారంభించారు. 11 గంటలకు పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నీరాజన మంత్రపుష్పాల సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

● భానుడి భగభగ


నిర్మానుష్యంగా ఉన్న సామర్లకోట ఫ్లైఓవర్ బ్రిడ్జి

సామర్లకోట: గత 10 రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. వాతారణం మార్పుతో జనం బెంబే లెత్తుతున్నారు. బుధవారం పట్టణంలో 38 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఉదయం ఏడు గంటలకే ప్రారంభమైన ఎండ సాయంత్రం ఆరు దాటినా వేడి తగ్గట్లేదు. వర్షాలు పడాల్సిన సమయంలో ఎండలు కాస్తుండటంతో వరికి సాగునీరు అందని పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. నిత్యం ఎంతో రద్దీగా ఉండే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై నిర్మానుష్యంగా మారింది. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు చల్లటి పానియాల వైపు మొగ్గు చూపుతున్నారు.